# ఆమె మీద..!

కిశోర్

•

ఆమె విద్యాధనంతో విఱ్ఱవీగుతోంది. దేవతాంగనవంటి వనిత గనుక ఆమె గర్వం సుగర్వంగా పరిగణించాను. ఆమె చమత్కృతి నన్ను వున్మాదుణ్ణి చేస్తోంది. చూచి చూచి ఒక్క సినిమాలో ఆమెను ఎవరెస్టు తారను చెయ్యాలనిపించింది నాకు. అది ఆమెకోరిక కాకపోయినా—నావాంఛకోసరమైనా — ఆమెకు హీరోయిన్ పాత్ర నిచ్చాను.

ఆమె తన లలితమైన అభినయ సొగసును చాటి, మేటిప్రపంచంలో నాకూ, నా చిత్రానికీ కీర్తి తెప్పించింది. అప్పట్నుంచి ఆమెమీద నాకోవిధమైన 'యిది'. ఇదంటే తెలియందేముంది?

ఇంత శ్రమపడిన్పటికీ—నా వాలకాన్ని అప్పుడప్పుడూ ఆమె ఏవగించుకోవటం జరుగుతునేవుంది. కానీ—ఆ 'యిది' నన్ను వదలకుండావుంది.

కాలక్రమేణా...నా డైరక్షనువల్లనే ఆమె అంతటితార ఐందని ఆమెకు తెలిసింది. ఆమె యీసంగతి గ్రహించగలిగిందని నాకు తెలిసినప్పటినుంచీ నాకు నిద్ర పట్టేది కాదు.

వెంటనే మరొక పిక్చరు తీస్తున్నాననీ—ఆమె నాతో నటించాలనీ ఓలేఖ వ్రాశాను. ఆమె సమాధానంకోసరం పరితపిస్తూ సింహద్వారంలో తిష్ఠ వేశాను.

ఇదిగో సమాధానం వచ్చేసింది.

అబ్బ! ఎంతచక్కగా వ్రాసింది! కవరువిప్పాను కానీ జబాబులో—నా పిక్చర్లో నటించటానికి అభ్యంతరంలేదుట! కానీ నాతో మాత్రం వల్లకాదంటోంది.

• • •

మరొక సుప్రభాత పౌర్ణమినాడు. ఆమెను పిలిపించాను. ఆమె వచ్చింది. నామీది గౌరవమర్యాదలు ఆమెకు లేకపోలేదు. ఆమెను లాలించి నచ్చచెప్ప యత్నించాను. ఆమె వినలేదు. అప్పుడామె ఏకాంతవనిత. కొద్దిగా బలాత్కరించాను. ఆమె కళ్ళలో ఎఱ్ఱటి జీఱలు తియ్యగా కనిపించాయి. తఫీల్మని చూచి ఒక చెంపపెట్టు పెట్టినట్లు కొంచెంగా జ్ఞాపకంవుంది. ఆమె చేతులు అతిసున్నితంగా వుండటంచేత ఆ దెబ్బ నన్ను కొట్టినట్లేలేదు.

నన్ను తిరస్కరించి — దెబ్బలాడి వెంటనే ఆమె బస్సుస్టాండుకు వెళ్ళింది. నాకు

మాత్రం పౌరుషంలేదు! నేను కూడా ఆమెను సాగనంపబూనాను. బస్సువచ్చింది. అది సినిమాలు వదిలేటైము. అప్పటికే చాలా ప్రొద్దుపోవటంచేత బస్సులో జనం అధికంగా వున్నారు.

అదృష్టవశాత్తు ఆమె నా ఎదుటనే కూర్చోవటం తటస్థించింది. నా హృదయంలో కోపాగ్ని కాలిపోతోంది కానీ—ఆమె కళ్ళు నన్ను గిలిగింతలు పెడుతున్నాయి. అప్రయత్నంగా నాలోనేను నవ్వుకున్నాను. నా వాలకాన్నిచూచి ఆమె లోలోపల వురుముకుంటోంది.

• • •

కోర్టులో యిద్దరం నించున్నాం. నాకెదురుగా—కటకటాల్లో ఆమె నావేపే చూస్తోంది. న్యాయవాది నాతో "అన్నీ నిజమే చెప్తాన"ని ప్రమాణం చేయించాడు. సంగతి చెప్పకతప్పిందికాదు. అన్యాయంగా ఆమెనుబలాత్కరించాను. నిజమే! బస్సులో ఆమెను అంతమందిలో చెంపపెట్టు పెట్టాను. నిజమే. ఐతే నిజమేనని చెపితే ప్రభుత్వం వూరుకుంటుందా? అన్యమార్గంగా అనృతమాడడం ఎలాగా అని నాలోనేను బాధపడుతున్నాను.

జడ్జిగారు మళ్ళీ మేల్కొల్పారు. ప్రయత్నించి చెపుతున్నాను—

అయ్యా! ఆమె నాకంపెనీలో ఘనత చెందిన స్టార్ మాట నిజమే! గత పిక్చరు పూర్తిఐంతర్వాత ఆమెకూ నాకూ భాషా పరిచయం తగ్గిపోయింది. ఆనాడు అప్రయత్నంగా మేమిద్దరం ఒకేబస్సులో ప్రయాణించటం జరిగింది.

పూర్వ పరిచితురాలవటంచేత ఆమెకు నాసీటును offer చేశాను. నన్ను అభినందించకుండానే ఆమె నా స్థానంలో కూర్చుంది. నేను నిలుచునేవున్నాను. ఇంతలో బస్సు కండక్టరు పైనించి క్రిందకు దిగివచ్చాడు. ఆమె అతన్నిచూచి, చంకను తగిలించిన తోలుసంచిని తీసింది. దాని మూతివిప్పి, అందులోని మనీపర్సును బైటకు తీసింది. పెద్దసంచి మూతిబిగించి చంకనున్న సంచిని తీసి దానిమూతి విప్పింది. అందులో యీ మనీపర్సు పెట్టి, పెద్దసంచి మూతిబిగించి చంకను వేసికొంది.

ఇంతలో బస్సు కండక్టరు తిరిగి పైకి వెళ్ళిపోయినాడు. ఆమె తన చంకనున్న సంచితీసింది. దానిమూతి విప్పి మనీపర్సు తీసింది. పెద్దసంచి మూతిబిగించి చంకను వేసుకొంది. మనీపర్సు విప్పి ముందుతీసిన బేడకాసు దానిలోవేసి మూతి బిగించింది.

కథాంజలి

| | |
|---|---|
| విడిప్రతి | 0-3-0 |
| సంవత్సర చందా | 3-4-0 |

(ప్రత్యేక సంచికలతోసహా)

చంకనున్న పెద్దసంచి తీసి దాని మూతి విప్పింది. అందులో యీ మనీఫర్సు పెట్టి దానిమూతి బిగించింది. తర్వాత యథా తథంగా పెద్దసంచిని చంకను వేసుకుంది.

ఇంతలో బస్సు కండక్టరు తిరిగి వచ్చాడు. ఆమె టిక్కెట్టు కొనటానికి తన చంకనున్న సంచిని తీసింది. దాని మూతి విప్పింది.... ... ... ...

జడ్జి—షటప్ ! అన్నాడు.

ఆమె నావేపు చూచి తదేకంగా నవ్వుతోంది. ఆమెనవ్వు నన్ను ప్రమత్తుని చేస్తోంది. కానీ జడ్జిగారికి జబాబివ్వాలి !

అయ్యో ! ఇంతఘుట్టం నిజంగా జరిగింది చెప్పుతుంటే — వినటానికే మీకు విసుగుపుట్టిందే!—మరి—కళ్ళారా చూచే వాడికి మరెంత బాధ కలుగుతుందో మీరే ఆలోచించండి! అందుకే ఆలెంపపెట్టు అలా యిచ్చాను'' అన్నాను.

ఆమె కాంపర్‌మైజ్ ఐపోయింది. కేసు కొట్టేశారు. ఆమే నేనూ కలిసి ఒకే బస్సులో మళ్ళీ ప్రయాణించాల్సి వచ్చింది. ఈసారి ఆమెను అంత బాధపెట్టకుండా టిక్కెట్టు నేనే కొన్నాను. ఆమె నాకు అభినందనాలిచ్చింది.


ఆ షా........

బాగా అలముకుంటుంది. శాశ్వతంగా నిలుస్తుంది.




★

మీ
అందానికి
ఆషా
సౌందర్యాన్ని
చేకూరుస్తుంది.

★

M/s. IDEAL INSTITUTE LTD., 45/47, Princess Street, Bombay 2.